# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 18 జనవరి 2026 | 11 పేజీలు





నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను

## వెంటనే పూర్తి చేయాలి



8

# మహా పూజకు వేళాయె

- దక్కన్‌పీఠ భూమి ఆదివాసీల ఆరాధ్య దైవం..
- నేడు రాత్రి నాగోబాకు గంగాజలంతో మహాపూజ
- కొండకోనల్లో వెలసిన శేషనాగు స్వరూపుడు..
- ఇప్పటికే చేరుకున్న మెస్రం వంశీయులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు ■ 22న దర్బార్
- దర్బార్‌కు హాజరుకానున్న డిప్యూటీ సీఎం, మంత్రులు
- ఎస్పీ పర్యవేక్షణలో భారీ పోలీస్ బందోబస్తు
- 100 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- జాతర శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

కొండకోనల్లో వెలిసిన గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబా.. ప్రతీ ఏటా పుష్య అమావాస్య సందర్భంగా జరిగే ఈ జాతరకు ఎంతో విశిష్టత ఉంది.. ఆరు రాష్ట్రాలకు చెందిన గిరిజనులు లక్షలాదిగా ఆలయానికి తరలివస్తారు. మెస్రం వంశీయులు కేస్లాపూర్ గ్రామంలోని ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే జాతర వారం రోజుల పాటు అధికారికంగా కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ఈ నెల 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ జూపల్లి, లక్ష్మణ్ విచ్చేయనున్నారు. మరోవైపు పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు.

10



# ఆమెకే అందలం

## మొదలైన అభ్యర్థుల అన్వేషణ

- కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్ల ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు మహిళలకే
- నాలుగు బీసీలకు ■ ఒక మున్సిపాలిటీ ఎస్సీలకు...
- మందమర్రికి ఎన్నికలు లేనట్లే ■ తారుమారైన ఆశలు..
- అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్ర పోటీ
- మూడు మున్సిపాలిటీల్లో భారీగా బీజేపీ ఆశావహులు
- మేము సైతం అంటూ బీఆర్ఎస్, ఎంఐఎం బరిలోకి...

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగక ముందే రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రభుత్వం తాజాగా చైర్మన్ పదవుల రిజర్వే షన్లను ఖరారు చేయడంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల వేటలో నిమగ్నమయ్యాయి. మొత్తం 11 మున్సిపాలిటీల్లో మెజారిటీ స్థానాలను మహిళలకు కేటాయించడం ద్వారా ఈసారి పురపాలక పాలనలో వారిదే పైచేయి కానుంది. కొత్తగా ఏర్పడిన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌ను బీసీ జనరల్‌కు కేటాయించగా, ఆదిలాబాద్, నిర్మల్ వంటి కీలక స్థానాలు మహిళా ఖాతాలోకి వెళ్లాయి. రిజర్వేషన్లు అనుకూలించడంతో ఇప్పటికే ఆశావహులు తమ పార్టీ ముఖ్య నేతల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. నోటిఫికేషన్ కూడా ఈ వారంలోనే వెలువడే అవకాశం ఉండడంతో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోలాహలం కనిపిస్తోంది.



వివరాలు 2లో

# చెప్రాల మహాపాదయాత్ర ప్రారంభం

- ఎలుకపెల్లి నుంచి మహా పాదయాత్ర ప్రారంభం ■ అభయ ఆంజనేయ ఆలయంలో ప్రత్యేక పూజలు..
- బెజ్జూర్, చింతలమానేపల్లి మండలాల మీదుగా మహారాష్ట్రాతకు ■ తరలివచ్చిన హనుమాన్ భక్తులు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఎలుకపెల్లి (బి) అభయ ఆంజనేయ ఆలయం నుండి చెప్రాల మహా పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. ఈ 21వ మహా పాదయాత్రను పెద్ద సిద్దాపూర్ సర్పంచ్ సెండే పద్మశంకర్ లు ప్రారంభించారు. ఈ మహా పాదయాత్ర ఎలకపల్లి బి ఆలయం నుండి ప్రారంభమై బెజ్జూరు రంగనాయక ఆలయం, మండలంలోని కోరుత గూడెం, పోతే పెల్లి, భార గూడెం, ముంజంపల్లి, చింతల మానేపల్లి మండలంలోని రుద్రపూర్, చింతల మానేపల్లి, బాలాజీ అనుకోడ, బాబాపూర్ మీదిగా మహారాష్ట్రలోని చెప్రాల ఆధ్యాత్మిక కేంద్రానికి చేరుకుంటుంది. సుమారు 50 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుంది.

కుమ్రంభీం ఆసిఫాబాద్ | 11

# కలెక్టర్ వెంకటేష్ దోత్రే బదిలీ

- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్ హరిత
- ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్ సింగ్ బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



# రూ.200 కోట్లతో విద్యాసౌధం

- యంగ్ ఇండియా గురుకులం సిద్ధం..
- గిరిజన విద్యార్థులకు అందనున్న సాంకేతిక విద్య
- వచ్చే ఏడాది నుంచి ప్రారంభం కానున్న గురుకులం
- కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే
- వాంకిడి మండలం బెండారలో ప్రభుత్వ స్థలం పరిశీలన

ద్విచక్ర వాహనాల

# దొంగ అరెస్టు

- జల్సాల కోసం ఆస్పత్రులే టార్గెట్‌గా బైక్‌ల చోరీలు
- 4లక్షల విలువ చేసే 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- సరైన పత్రాలు లేకుండా వాహనాలు కొనుగోలు చేసిన 11 మంది రెస్టు.. పరారీలో మరొకరు
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

వివరాలు 4లో



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**విధులలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించకుండా ఉండాలి - సమయపాలన తప్పనిసరి.**
**సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలి.**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

పోలీసులంతా విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నిర్వహించిన పరేడ్ను ఆయన పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవ న్నారు. నిత్యం వ్యాయామం చేస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ ఇచ్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. మొదటగా సిబ్బంది గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారికి అందజేసి, పరేడ్ నిర్వహించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని ప్రతి వరం శనివారం నిర్వహించే పరేడ్ నందు పాల్గొని పోలీసు నిర్వహించే కవాతునందు పాల్గొని పరిపూర్ణత చెందాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించవద్దని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ (లోన్ నందు హామీ) ఇచ్చే సమయంలో సరైన వారికి ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ పాల్గొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. 50 సంవత్సరముల పైబడిన సిబ్బందికి ప్రత్యేకంగా యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కె నాగరాజు, ప్రేమ్ కుమార్, కె ఫణిదర్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనులు వేగంగా పూర్తి చేస్తాం

**వాంకిడి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనులు వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేస్తామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. వాంకిడి మండలం బెండార గ్రామంలోని ప్రభుత్వ స్థలాన్ని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం కోసం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాతమకంగా నియోజక వర్గానికి రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపడుతుందని తెలిపారు. గురుకులంలో విశాలమైన గదులు, పాఠశాల భవనాలు, క్రీడా స్థలం



ఏర్పాటుకు సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరం ఉంటుందని అన్నారు. సర్వే అధికారులు, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులు వెంటనే స్థలానికి హద్దులు నిర్ధారించి చదును చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం దావరా ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, సాంకేతికత, నైపుణ్యతతో కూడిన శిక్షణ లభిస్తుందని తెలిపారు. భవన నిర్మాణాలు చేపట్టి వచ్చే విద్యాసంవత్సరం అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, వాంకిడి తహసీల్దార్లు రియాజ్ అలీ, కవిత, సర్వేయర్లు రామకృష్ణ, టీజీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జూర్ నుండి చెప్రాలకు
# మహాపాదయాత్ర ప్రారంభం

**బెజ్జూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం ఎలుకపెల్లి (బి) అభయ ఆంజనేయ ఆలయం నుండి చెప్రాల మహా పాదయాత్ర శనివారం ప్రారంభమైంది. ఈ 21వ మహా పాదయాత్రను పెద్ద సిద్దాపూర్ సర్పంచ్ సెండే పద్మశంకర్ లు ప్రారంభించారు. ఈ మహా పాదయాత్ర ఎలకపల్లి బి ఆలయం నుండి ప్రారంభమై బెజ్జూరు రంగనాయక ఆలయం, మండలంలోని కోరుత గూడెం, పోతే పెల్లి, భార గూడెం, ముంజంపల్లి, చింతల మానేపల్లి మండలంలోని రుద్రపూర్, చింతల మానేపల్లి, బాలాజీ అనుకోడ, బాబాపూర్ మీదిగా మహారాష్ట్రలోని చెప్రాల ఆధ్యాత్మిక కేంద్రానికి చేరుకుంటుంది. సుమారు 50 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుంది. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా మహా పాదయాత్ర ప్రారంభమైంది. అనంతరం మహారాష్ట్రలోని గడిచిరెల్లి జిల్లా చెప్రాల కార్తీక స్వామి ఆధ్యాత్మిక కేంద్రానికి చేరుకుంటుంది. ఆలయంలో పాదయాత్ర భక్తులు బసచేసి పూజలు నిర్వహిస్తారు.

**పాదయాత్రలో పండ్లు, నీళ్ల వాటర్ బాటిల్ పంపిణీ...**

బెజ్జూర్ మండల కేంద్రంలో పాదయాత్ర భక్తులకు అరటి పండ్లు స్థానిక సర్పంచి సరోజ తిరుపతి, వాటర్ బాటిళ్లు మాజీ ఎంపిటీసీ పర్వీన్ సుల్తానా జావిద్ అలీ పంపినీ చేశారు. రంగనాయక ఆలయంలో సామల వెంకటేశం సామల వెంకటేశం తేనీటి విందు ఏర్పాటు చేశారు. నాగులవాయి యూత్ ఆధ్వర్యంలో పాదయాత్ర యాత్ర భక్తులకు టిఫిన్ అందించారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ రంగనాథ ఆలయ కమిటీ అధ్యక్షులు మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీవర్ధన్, ఎలుక పల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రాజు, సామల తిరుపతి, సెండ శంకర్, తిరుపతి, అమీరుద్దీన్, జాకీర్ పాల్గొన్నారు.

# విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి దగ్ధం

**పెంచికల్‌పేట్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గోంట్లపేట గ్రామం పెద్దవాగు రోడ్డు మార్గంలో వరిగడ్డి లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్‌కుకు విద్యుత్ తీగలు తగలడంతో వరి కట్టలు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలకు తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# గృహజ్యోతి పథకం పేదలకు వరం

**బెజ్జూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో గృహజ్యోతి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను సిర్పూర్ నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాచకొండ వర్ధన్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో భాగంగా గృహజ్యోతి పథకం అర్హులైన లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ధి పొందుతున్నారని అన్నారు. ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పాలనకు నిదర్శనం భవిష్యత్తులో కూడా




ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ధర్మయ్య, జూనియర్ లైన్మెన్ బాలాజీ, ఉప సర్పంచ్ రాచకొండ ఆదర్శ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎంపీడీవో

**కుభీర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రమైన కుభీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం సీఎం కప్ పోటీలను మండల అధికారి సాగర్ రెడ్డి మండల విద్యాధికారి విజయ్ కుమార్‌లు సీఎం కప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధికారి ఎంపీడీఓ సాగర్ రెడ్డి విద్యాధికారి విజయ్ కుమార్‌లు మాట్లాడుతూ.. మండలంలో 42 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు సీఎం కప్ పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో గెలుపొందేలా పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. దింతో మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలలో నాలుగు క్లస్టర్లు గా విడదీసి పోటీలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలో కోకో కబడ్డీ వాలీబాల్ పోటీలను నిర్వహిస్తామని అన్నారు.



## మంచిర్యాల జిల్లాలో మున్సిపల్

# వార్డుల రిజర్వేషన్ల ఖరారు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 'నా భారత్ - నా ఓటు'

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ - నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.



## యశోదలో క్యాన్సర్‌కు వైద్యం

**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లోని మలక్‌పేట యశోద ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధి నయం చేసేందుకు అరుదైన వైద్యం అందుబాటులో ఉందని అంకాలజిస్ట్ వైద్యులు డాక్టర్ రోహిత్ రెడ్డి తెలిపారు. నిర్మల్ జిల్లాకు చెందిన ఎంఏ అహ్మద్ క్యాన్సర్ వ్యాధితో రావడంతో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఏఎంఎల్ చికిత్స ద్వారా క్యాన్సర్ వ్యాధి నయం చేయడం జరిగిందని తెలిపారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలను వివరించిన డాక్టర్ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఎన్నో రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్యాన్సర్ రోగుల పట్ల అవగాహన పెంచేందుకు తమ శాఖ చర్యలు తీసుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పవన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా

### మంత్రి వివేక్‌పై విమర్శలు



**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. మంత్రి వివేక్ చెన్నూరు నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టోలో ఒక్క హామీని నెరవేర్చ లేదని దుయ్యబట్టారు. దీనికి తోటు నియోజకవర్గంలో 45 వేల మంది యువకులకు ఉద్యోగాలు, మైనింగ్ ఇన్సిట్యూట్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు, అగ్రిరీసెర్చ్ సెంటర్, అగ్రికల్చర్ మినీ యూనివర్సిటీ, కరకట్టల నిర్మాణం హామీ ముందడుగు పడలేదని వెల్లడించారు. ఎమ్మెల్యే వివేక్‌పై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకత, వివేక్ విడుదల చేసి మోసపూరిత మేనిఫెస్టోతో ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ నియోజకవర్గంలోని దిల్వార్పూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో మృతి చెందిన వివిధ బాధితుల కుటుంబాలను మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం పరామర్శించారు. కదిలి, దిలావర్‌పూర్, మాడెగాం ఇతర గ్రామాల్లో కార్యకర్తల కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ధర్మాజీ రాజేందర్ అనిల్ రమణారెడ్డి గంద్రతీశ్వర్ తదితరులున్నారు.



# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

## 4 లక్షల విలువచేసే, 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం - ఆసుపత్రులే టార్గెట్‌గా చోరీలు

## వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఆసుపత్రుల ప్రాంగణాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న ఘరానా దొంగను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలన్న దురశాలతో జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తున్న చౌహాన్ శ్రావణ్ కుమార్ అలియాస్ రమేష్ ను అరెస్టు చేసి 12 ద్విచక్ర వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రితో పాటు.. నిర్మల్ లోని ఆసుపత్రుల వద్ద బైక్‌లను దొంగతనం చేసి పలువురికి నిందితుడు విక్రయించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఇతని వద్దనుండి స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాల విలువ 3,86,000/- వేల వరకు ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆసుపత్రి వద్ద, మరియు నిర్మల్‌లోని ఆసుపత్రుల వద్ద దొంగలించి పలువురికి విక్రయించడం జరిగింది. దొంగ బండ్లను ఎలాంటి పత్రాలు లేకుండా కొనుగోలు చేసిన 12 మంది పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు ముఖ్యంగా వాహన నంబర్లను చెరిపివేసి నకిలీ నంబర్ ప్లేట్లను తప్పుడు నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకొని తప్పించుకుంటూ తిరుగుతున్నట్లు అదే విధంగా వాహనాలకు ఉన్నటువంటి చేసేస్ నెంబర్లను చెరిపేసి వాహనాలపై సంచరిస్తున్నట్లు తెలిపారు. దొంగ బండ్లను తెలిసిన కొనుగోలు చేసి వాటిని వినియోగిస్తున్న అందరిపై కేసు నమోదు చేసినట్లు 12 మందిలో 11 మందిని అరెస్టు చేసినట్టు, ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరందరిని రిమాండ్‌కు జిల్లా న్యాయస్థానానికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజల ఆస్తికి నష్టం కలిగించేలా వ్యవహరించేలా ప్రవర్తించిన వారిని విడిచి పెట్టేది లేదని కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ వాహనాలను దొంగలను పట్టుకోవడంలో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలను కొనుగోలు చేయవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. వాహన పత్రాలు లేకుండా కొనుగోలు చేసినట్లయితే కొనుగోలుదారులు కూడా నిందితులుగా పరిగణింపబడతారని తెలిపారు. సరైన పత్రాలు లేకుండా వస్తువులను, నగలను, వాహనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, ఎస్సైలు పీర్ సింగ్, విష్ణు ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం చనాఖా- కొరటా బ్యారేజ్ నుంచి నీటి విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే పనులు పూర్తి కాకుండా నీటిని ఎలా విడుదల చేస్తారంటూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు శుద్ధి కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. అయితే మాజీ మంత్రి జోగు రామన్న అక్కడికి వెళ్లకుండా శాంతి నగర్లోని అయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో ఉన్న ఆయనను అదుపులో తీసుకోవడంతో పార్టీ కార్యకర్తలు అడ్డుకున్నారు. ఆందోళనల మధ్య ఆయనను స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతు పనులు పూర్తి కాకుండా, నిధులు కేటాయించకుండా సీఎం నీళ్లు విడుదల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పైగా భారత రాష్ట్ర సమితి హయాంలో చేపట్టిన ప్రాజెక్టుకు కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి రామచంద్రారెడ్డి పేరు ఎలా పెడతారని ప్రశ్నించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శనివారం ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ జీవన్ రెడ్డి పాల్గొని డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ డిఎస్పి మాట్లాడుతూ వేగం కన్నా ప్రాణం మిన్న అంటూ, అతివేగం ప్రమాదాలకు కారణం అవుతుందని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ఉండాలని తెలిపారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతిని అలవర్చుకొని వాహనాలను నడపాలని ప్రమాదం సంభవిస్తున్నది అన్న సమయంలో చాకచక్యంగా వ్యవహరించి ప్రాణనష్టాన్ని ప్రమాదాన్ని జరగకుండా చూడాలని, ఎదుటి వ్యక్తి గాని, జంతువు గాని తమ వాహనం వైపు వస్తున్నట్లయితే తప్పించే విధంగా డ్రైవింగ్ చేయాలని తెలిపారు. డ్రైవర్లు ఇంధనం కాపాడాలని ఉద్దేశంతో కొన్ని సందర్భాలలో న్యూట్రల్లో ఉంచి వాహనాలను నడుపుతారని వాటి వల్ల వాహన ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఆర్టీసీలో ప్రమాదం సంభవిస్తే ప్రాణ నష్టం ఎక్కువగా ఉంటుందని అత్యంత భద్రతతో మరియు వాహనం నడిపే సమయంలో అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్ఎంఎస్ భవాని ప్రసాద్ మరియు డిఎం ప్రతిమారెడ్డి, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్సై దేవేందర్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ

**జన్నారం, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం 2026 డైరీనీ తహసిల్దార్ రాంమోహన్ ఆర్ఐ భానుచందర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కృష్ణ ఉపాధ్యక్షులు కార్యదర్శి కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఆవిష్కరించారు మంచిర్యాల జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా క్యాదర్శి జగన్ కార్యవర్గ సభ్యులు సత్యనారాయన నాగేశ్వర్ పాపారావు, శంకర్ లింగం కైలాసం,వైకుంఠం, రాజమౌళి భూమన్న కార్యదర్శి చంద్రయ్య లచ్చన్న శరన్దాస్ మురళి తారాచంద్ దశరద్ లింగం తదితరులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ

## ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులు, కాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలో 30 వార్డులకు డెడికేషన్ కమిషన్ కేటాయింపు ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలకు కేటాయించిన వార్డులను లాటరీ పద్ధతిలో రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళలకు 50 శాతం సీట్లను మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు గజానన్, రాజేందర్, పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ

**బెల్లంపల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల తెరపైకి జనసేన పార్టీ వచ్చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మంతన సంపత్ రంగంలోకి దిగాడు. ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, క్యాతన పల్లి, నస్పూర్, చెన్నూరు, లక్షెట్టిపేట పురపాలక సంఘాల్లో పోటీచేస్తుందని ప్రకటించారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేనా పార్టీ సైనికుల రంగంలో ఉంటారని తెలిపారు. యువత, మహిళలకు ప్రాధాన్యత ఉందనన్నారు. సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలో జనసేన పార్టీకి ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని తెలిపారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సన్నద్ధమవుతున్నట్లు సంపత్ వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకే పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసిందని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు మంచిర్యాల కార్పొరేషన్ లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన వివరించారు. ఎన్నికల్లో తమ పార్టీ యువతకు, మహిళలకు తగిన ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డుల్లో జనసైనికులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 మున్సిపల్ వార్డు స్థానాలను జనసేన కీలకంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. జన సైనికులను రాజకీయ నాయకులుగా చేసేందుకు తమకు అవకాశం వచ్చిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బలాన్ని నిరూపిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో జనసేన రాష్ట్ర యూత్ అడహక్ కమిటి సభ్యుడు మాయ రమేష్, విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సాగర్ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు సలిగంటి శ్రీనివాస్, మేకల పవన్ కళ్యాణ్, ముడుపు ప్రణయ్ శనిగారపు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



# ఆదిలాబాద్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

## మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి - ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, కమిషనర్ సీసీఎన్ రాజు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్లను వెల్లడించారు. ఎస్టీలకు 3 (1 మహిళకు), ఎస్సీలకు6 (3 మహిళలకు), బీసీలకు 15 (7 మహిళలకు), అన్ రిజర్వ్ కేటగిరీ 25 (13 మహిళలకు) కేటాయించారు.

**వార్డుల వారీగా రిజర్వేషన్లు...**

ఎస్సీ: 1వ వార్డు(మహిళ), 8వ వార్డు(జనరల్), 11వ వార్డు(మహిళ), 17వ వార్డు (జనరల్), 18వ వార్డు (జనరల్), 42వ వార్డు (మహిళ) ఎస్టీ: 9వ వార్డు(మహిళ), 12వ వార్డు (జనరల్), 14వ వార్డు(జనరల్) బీసీ: 3వ వార్డు(మహిళ), 7వ వార్డు (మహిళ), 10వ వార్డు (మహిళ), 20వ వార్డు (జనరల్), 24వ వార్డు(జనరల్), 26వ వార్డు (జనరల్), 31వ వార్డు (మహిళ), 32వ వార్డు(మహిళ), 33వ వార్డు(జనరల్), 36వ వార్డు (మహిళ), 38వ వార్డు (మహిళ), 43వ వార్డు(జనరల్), 44వ వార్డు (జనరల్), 46వ వార్డు(జనరల్), 49వ వార్డు(జనరల్) **ఇతరులు:** 2వ వార్డు(జనరల్), 4వ వార్డు(జనరల్), 5వ వార్డు(మహిళ), 6వ వార్డు(మహిళ), 13వ వార్డు(మహిళ), 15వ వార్డు (మహిళ), 16వ వార్డు(మహిళ), 19వ వార్డు (జనరల్), 21వ వార్డు(జనరల్), 22వ వార్డు(జనరల్), 23వ వార్డు (జనరల్), 25వ వార్డు(మహిళ), 27వ వార్డు(జనరల్), 28వ వార్డు(జనరల్), 29వ వార్డు(మహిళ), 30వ వార్డు (జనరల్), 34వ వార్డు(జనరల్), 35వ వార్డు (మహిళ), 37వ వార్డు(మహిళ), 39వ వార్డు (మహిళ), 40వ వార్డు(జనరల్), 41వ వార్డు(మహిళ), 45వ వార్డు(మహిళ), 47వ వార్డు(జనరల్), 48వ వార్డు(మహిళ).



### వరస దొంగతనాల కేసును

# ఛేదించిన బేల పోలీసులు

### గంటల్లో ఛేదించిన చోరీ కేసు

**బేల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

బేల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వరుస దొంగతనాల కేసులో నిందితుడు అభి ఏ కుంచెలవార్ అభినవ్ ను బేల ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకోవడం జరిగింది. నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో బేల గ్రామంలో ఫర్టిలైజర్ షాపులు, బ్యాంక్, ఇతర దుకాణాల షట్టర్లు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడ్డానని తెలిపారు. దొంగతనం చేసిన నగదును చేనులో దాచి పెట్టినట్లు, దొంగతనానికి ఉపయోగించిన గడ్డపార, బట్టలు, మొబైల్ ఫోన్ మరియు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దొంగలించబడిన నగదు లెక్కించగా మొత్తం రూ. 58,000/- ఉన్నట్లు తేలింది.బేల పోలీసులు నగదు, గడ్డపార, బట్టలు, మొబైల్ ఫోన్ మరియు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## కొనసాగుతున్న సప్తహా వేడుకలు

**సారంగాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంల భాగవత హనుమాన్ సప్తహా వేడుకలు కొనసాగుతున్నవి. సాయంత్రం రోజు హనుమాన్ మందిరంలో అన్న పూజ అంతరం సరస్వతి అన్వేష చార్యులు భాగవత పురాణ ప్రవచనాలు, రాత్రి వేళ కళాకారిణి నాగరాణి బృందంచే హరికథా కాలక్షేపాలు కొనసాగుతున్నాయి. చివరి రోజు మంగళవారం గోపాల కాల్వ ఉట్టి కార్యక్రంతో సప్తహా వేడుకలు ముగింపు ఉంటుందని హనుమాన్ వేడుకల కమిటి,రెడ్డి సంఘం అద్యక్షులు పదిరె లక్ష్మారెడ్డి, నిర్వాహకులు నారాయణరెడ్డి, సభ్యులు తెలిపారు.



# భీమయ్యక్ ఆలయాన్ని నిర్మిస్తాం

**తిర్యాణి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సుంగాపూర్‌లో భీమయ్యక్ ఆలయాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే కోవ లక్ష్మి గిరిజనులకు హామీ ఇచ్చారు. జాతర సందర్భంగా శనివారం ఆమె ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాం గిరిజన సంప్రదాయ బద్దంగా నృత్యాలు చేసి దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే జాతర వరకు ఆలయ నిర్మాణం చేపడుతామ న్నారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో శ్యామల మాట్లాడుతూ జాతర నిర్వహణకు ఐటీడీఏ ప్రత్యేక నిధులు మంజూరయ్యే విధంగా పీవోకు వివరిస్తామన్నారు. అనంతరం క్రీడా కారులకు బహుమతులు అందజేశారు. సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే



ను సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అక్షయ్

**జన్నారం, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

శనివారం తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామ పంచాయతీ 2 వ వార్డు సభ్యుడైన మేకల అక్షయ్ కుమార్‌ని నియమించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు కొండ నవీన్ అన్నారు తెలంగాణ వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కొండ నవీన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు జక్కని పరందాములు ఇట్టి నియామక ఉత్తర్వులను జారీ చేశారు. వార్డు మెంబర్ల ఫోరం బలోపేతానికి వార్డు మెంబర్ల ఫోరం డిమాండ్ల సాధనకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మేకల అక్షయ్ కుమార్ కు అధ్యక్షుడు పరంధాములు సూచించారు నూతనంగా ఫోరం. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినందకు శుభాకాంక్షలు తెలిపుతూ




గ్రామ అభివృద్ధి మనందరి ధ్యేయమని తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఫోరం అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# విద్యుదాఘాతంతో గేదె మృతి

**ఖానాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సుర్జాపూర్ గ్రామనికి చెందిన జుంగవేణి ఆనంద గౌడ్ అనే రైతు రూ. 50 వేల విలువగల గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిన ఘటన సుర్జాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలకై మండలంలోని సుర్జాపూర్ గ్రామానికి చెందిన జుంగవేణి ఆనంద్ గౌడ్ గేదె రోజువారీగా మేతకు సదర్మాట్ కెనాల్ ప్రాంతంలోని పొలంలోకి శనివారం మేతకు వెల్లింది. పంట పొలాల్లోను పక్కన ఉన్న ట్రాన్స్ఫర్ కు కంచె లేకపోవడంతో మేతకు వెళ్లిన గేదె ట్రాన్స్ఫర్ విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడనే గేదె మృతి చెందింది. తక్షణమే విద్యుత్ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



### పోలీస్ క్యాలెండర్‌ను

# ఆవిష్కరించిన ఎస్పీ

### ప్రజలకు మెరుగైన సేవలందించాలి
### రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి
### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ క్యాలెండర్ ను శనివారం ఉదయం పోలీసు ముఖ్య కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆవిష్కరించారు. ప్రతీ ఏటా జిల్లా పోలీసులకు క్యాలెండర్ అందించే సంప్రదాయం పోలీస్ శాఖలో కొనసాగుతుంది. ముందుగా పోలీస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ అనంతరం పోలీసుల ఉద్దేశించి మాట్లాడుతూ నూతన ఉత్సాహంతో ప్రజలకు మరింత చేరువై విధులు నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసు దర్యాప్తులో మరింత సాంకేతిక పరిజ్ఞానం జోడించి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సరికొత్త నూతన విధానాలతో జిల్లా పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలన్నారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాంగ్ రూటు ప్రయాణం, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ ధరిస్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, వాహన నియమాలను పాటించాలని సూచించారు. ప్రజలకు నిస్వార్థమైన సేవలను అందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, విధులలో నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. విధులు నిర్వర్తించే సమయంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన ఏఎస్పీ మౌనిక, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు గిన్నెల సత్యనారాయణ, దేవిదాస్, అనసూయ, ఇచ్చోడ ఎస్సై పురుషోత్తం పాల్గొన్నారు.




# మంచిర్యాల మేయర్ పీఠం బీసీలదే

**ఖరారైన మున్సిపల్ రిజర్వేషన్లు...**
**డ్రా పద్ధతిన కేటాయించిన అధికారులు**
**మునిసిపల్ ఎన్నికలకు మరో అడుగు ముందుకు**
**ఎన్నికలకు సన్నద్ధమవుతున్న రాజకీయ పార్టీలు**

**మంచిర్యాల, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

నూత నంగా ఏర్పడ్డ మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి బీసీలనే వరించనుంది. ప్రభుత్వం వి డుదల చేసిన ప్రకారం కార్పొరేషన్‌ను బీసీ జనర ల్‌కు కేటాయించారు. దీంతో తొలి మేయర్ పీఠంపై బీసీలు జెండా ఎగుర వేయనున్నారు. శనివారం మునిసిపల్ రిజర్వేషన్లు ఖరారు కావడంతో మునిసిపల్ ఎన్నికలకు మరో అడుగు ముందుకు పడింది. ఇప్పటికే వార్డుల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల తుది జాబితాలు విడు దల కాగా, తాజాగా వార్డుల వారీ రిజర్వేషన్ ప్రక్రియ కూడా పూర్తయింది. వార్డులతోపాటు మునిసిపాలిటీల వారీగా మేయర్, చైర్మన్ అభ్యర్థుల రిజర్వేషన్లు సైతం విడుదల అయ్యాయి. జిల్లాలోని అన్ని మునిసిపాలిటీలలో వార్డుల వారీ రిజర్వేషన్‌లను కలెక్టర్, ఎ న్నికల అధికారి కుమార్ దీపక్ నేతృత్వంలో శనివా రం కలెక్టరేట్‌లో డ్రా పద్ధతిన కేటాయించారు. ఇక పా ర్టీల వారీగా బరిలో నిలిచే అభ్యర్థుల జాబితా వెలు వడాల్సి ఉండగా, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నే తలు ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నెలాఖరు లోగా అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి కానుండగా, రా ష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) నోటిఫి కేషన్ విడుదల చేయడమే మిగిలి ఉంది. ఎలక్షన్ షెడ్యూల్ కూడా ఈ నెల చివరి వరకు వచ్చే అవకాశాలు ఉండగా, ఫిబ్రవరి రెండో వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈ సీ సన్నద్ధం అవుతు న్నట్లు తెలుస్తోంది. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో జిల్లా వ్యాప్తంగా మునిసిపాలిటీల్లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

**పార్టీల సమాయత్తం....**

మునిసిపల్ ఎన్నికలపై వివిధ రాజకీయ పార్టీలు సైతం సమాయత్తం అవుతున్నాయి. అధికార కాంగ్రెస్ తోపాటు బీఆర్ఎస్, బీజేపీ, తదితర పార్టీలు సైతం ఈ విషయమై కసరత్తు మొదలు పెట్టాయి. మొన్నటి పార్లమెం టు ఎన్నికల్లో పట్టణ ఓట్లు పెరగడంతో పట్టుకోసం ఆయా పార్టీల నేతలు సమాయత్తం అవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు బెల్లంపల్లి, చెన్నూరు, క్యాతన్‌పల్లి, లక్షెట్టిపేట మునిసిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ సారి మునిసిపల్ ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు ఆయా పార్టీల నేతలు సిద్ధమవుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి మునిసిపాలిటీలను గెలుచుకోవడం తప్పనిసరికాగా, బల్దియాల్లో పట్టుకోసం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పటి నుంచే కార్యాచరణ ప్రారంభించినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ విషయానికి వస్తే మంచిర్యాల, చె న్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వివేకానం ద, గడ్డం వినోద్‌లు సైతం మునిసిపోల్స్‌పై ప్రత్యేక దృ ష్టి కనబరిచే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నా యి. మునిసిపల్ ఎన్నికలను ప్రజలు వ్యక్తిగతంగా ప రిగణించే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికలో ఆయా పార్టీల నేతలు ఆచితూచి నిర్ణయాలు తీసుకోనున్నారు.

**బరిలో హేమాహేమీలు...**

మంచిర్యాల కార్పొరేషన్‌గా ఏర్పడ్డ తరువాత మొదటి సారి ఎన్నికలు జరగనుండడంతో ఆశావహులు మేయర్ పదవి దక్కించుకోవాలనే ఉత్సా హంతో ఉన్నారు. తాజాగా బీసీలకే మేయర్ పీఠం రిజర్వ్ కావడంతో ఎ వరి ప్రయత్నాలు వారు మొదలుపెడుతున్నారు. కార్పొరేషన్ పరిధిలో బీసీలకు మొత్తం 20 సీట్లను రిజర్వ్ చేయగా, మేయర్ పదవి అధికార కాంగ్రెస్ పార్టీ వశమయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయి. గతంలో మునిసిపాలిటీగా ఉన్న సమయంలో చైర్మన్ పీఠాన్ని దాదాపుగా బీసీలే కైవసం చేసుకోగా, ప్రస్తుత ఎన్నికల్లో మేయర్ రేస్‌లో హేమాహేమీలు బరిలో నిలవనున్నారు.

**మునిసిపాలిటీల వారీగా ఇలా....**

మంచిర్యాల మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పదవి బీసీ జనరల్ విభా గానికి రిజర్వు అయింది. బెల్లంపల్లి మునిసిపల్ చైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయించగా, లక్షెట్టిపేట చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్‌కు, క్యా తన్‌పల్లి చైర్మన్ పదవిని జనరల్ మహిళకు, చెన్నూరు చైర్మన్ పదవిని బీసీ మహిళకు రిజర్వు చేశారు. మంచిర్యాల కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్‌లకు గాను ఎస్టీ -01, ఎస్సీ-09, బీసీ-20, అన్‌రిజర్వ్ -30 సీట్లు కే టాయించారు. బెల్లంపల్లి మునిసిపాలిటీలో 34 వార్డులకు గాను ఎస్టీ-01, ఎస్సీ-10, బీసీ-06, అన్‌రిజర్వ్-17 కేటాయించగా, క్యాతన్‌పల్లిలో 22 వార్డుల కు గాను ఎస్టీ-01, ఎస్సీ-07, బీసీ-03, అన్‌రిజర్వ్-11, చెన్నూరులో 18 వా ర్డులకు గాను ఎస్టీ-01, ఎస్సీ-03, బీసీ-05, అన్‌రిజర్వ్-09, లక్షెట్టిపేటలో 15 వార్డులకుగాను ఎస్టీ-01, ఎస్సీ-03, బీసీ-03, అన్‌రిజర్వ్-08 స్థానాలను కేటాయించారు.

**కార్పొరేషన్‌లో డివిజన్‌ల వారీగా రిజర్వేషన్లు...**

1 వార్డు. జనరల్ మహిళ, 2.ఎస్సీ మహిళ, 3. జనరల్ మహిళ, 4. ఎస్సీ జనరల్, 5. ఎస్సీ మహి ళ, 6. ఎస్సీ మహిళ, 7. జనరల్, 8. ఎస్సీ జనరల్, 9. ఎస్సీ మహిళ, 10. జనరల్, 11. ఎస్సీ జనర ల్, 12. బీసీ జన రల్, 13. ఎస్సీ జనరల్, 14. బీసీ జనరల్, 15. బీసీ జనరల్, 16. జనరల్, 17. బీసీ జనరల్, 18. బీసీ మహిళ, 19. ఎస్టీ జనరల్, 20. జనరల్, 21. జనరల్, 22. బీసీ మహిళ, 23. బీసీ జనరల్, 24. జనరల్ మహిళ, 25. జనరల్ మహిళ, 26. జనరల్, 27. జనరల్ మహిళ, 28. జనరల్, 29. జనరల్, 30. ఎస్సీ జనరల్, 31. జనరల్, 32. బీసీ జనరల్, 33. బీసీ జనరల్, 34. జనరల్, 35. జనరల్ మహిళ, 36. బీసీ మహిళ, 37. జన రల్, 38. జనరల్ మహిళ, 39. బీసీ మహిళ, 40. జనరల్ మహిళ, 41. జనరల్ మహిళ, 42. జనరల్ మహిళ, 43. జనరల్ మహిళ, 44. బీసీ జనరల్, 45. బీసీ మహిళ, 46. బీసీ మహిళ, 47. జనరల్, 48. జనరల్ మహిళ, 49. జనరల్, 50.బీసీ మహిళ, 51. జనరల్ మహిళ, 52. జనరల్ మహిళ, 53.బీసీ మహిళ, 54. జనరల్ మహిళ, 55. బీసీ మహిళ, 56. బీసీ జనరల్, 57. బీసీ జనరల్, 58. జనరల్ మహిళ, 59. జనరల్, 60. బీసీ మహిళ.

# బెల్లంపల్లి మున్సిపల్ రిజర్వేషన్ల ఖరారు




**బెల్లంపల్లి, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మున్సిపల్ వార్డు, చైర్మన్‌తో సహా అన్ని స్థానాల రిజర్వేషన్లు ప్రకటించారు. ఈ రిజర్వేషన్లు పాత రిజర్వేషన్లు తలకిందులు చేశాయి. 34వార్డుల రిజర్వేషన్లలో మెజార్టీగా స్థానాలు తలకిందులయ్యాయి. 12వార్డు ఎస్టీ జనరల్, ఎస్సీ 10, బీసీ 6, వార్డులు, 17 వార్డులను జనరల్ కి కేటాయించారు. ఈ రిజర్వేషన్లు వారి రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పవచ్చు. పక్క వార్డుల పై దృష్టి పెట్టాలల్సిన పరిస్థితీ దాపరించింది. అదికూడా లాభిస్తాదనే గ్యారంటీ లేదు. ఒక్కసారిగా అంతాఆగమ్య గోచరంలో పడిపోయారు. గతం చైర్మన్ పీఠం ఎస్సీ మహిళ ఉండగా మారిన రిజర్వేషన్ ప్రకారం బీసీ మహిళా జనరల్ అయింది. దాదాపు అన్ని స్థానాల రిజర్వేషన్లు మార్చారు.

**వార్డుల వారీగా మారిన రిజర్వేషన్లు..**

వార్డు నెం. 1 ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.2, ఎస్సీ (జి),వార్డు నెం.3,యుఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.4,ఎస్సీ (డబ్ల్యు),వార్డు నెం.5,యుఆర్ (జీ),వార్డు నెం.6,యుఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.7,యుఆర్ (జీ), వార్డునెం.8,యుఆర్ (జీ),వార్డు నెం.9,ఎస్సీ (జీ),వార్డు నెం. 10, బీసీ (డబ్ల్యూ),వార్డు నెం.11,యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.12,ఎస్టీ (జీ), వార్డు నెం.13, బీసీ (జీ), వార్డు నెం.14, ఎస్సీ (జీ), వార్డు, నెం. 15, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.16 బిసి (జీ),వార్డు నెం. 17, బీసీ (జీ), వార్డు నెం.18 బీసీ (డబ్ల్యూ), వార్డు నెం.19, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.20, యుఆర్ (జీ), వార్డు నెం.21 యుఆర్జీ, (జి), వార్డు నెం.22, ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.23, ఎస్సీ (డబ్ల్యూ), వార్డు నెం.24 ఎస్సీ (డబ్ల్యూ), వా ర్డు నెం.25, యుఆర్ (డబ్ల్యు), వార్డు నెం.26, ఎస్సీ (జీ), వార్డు నెం.27, ఎస్సీ (జీ), వార్డు నెం.28, యుఆర్ (జీ), వా ర్డు నెం.29, యుఆర్ (జీ), వార్డు నెం.30, బీసీ (డబ్ల్యూ), వార్డు నెం.31, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.32,యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.33, యుఆర్ (డబ్ల్యూ), వార్డు నెం.34, యుఆర్ (జీ) ఉన్నాయి. ఇదిలా ఉండగా రిజర్వేషన్ల పై వాడి వేడిగా చర్చ జరుగుతోంది. ఆశావహులు రిజర్వేషన్లు తీరుపై మాట్లాడుకోవడం హాట్ టాపిక్‌గా మారింది.

## మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధిస్తాం

**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ మున్సిపాలిటీలో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలకు సంబంధించిన చైర్మన్‌తో పాటు వార్డు కౌన్సిలర్ల రిజర్వేషన్లు అధికారికంగా ఖరారు అయ్యాయని ఆయా వార్డుల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేద్దామని పిలుపునిచ్చారు నిర్మల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బకాయిల సాధనకై చలో బస్ భవన్

**జన్నారం, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

పదవి విరమణ చేసిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావలసిన 2017 పేస్కేల్ బకాయిలు వెంటనే చెల్లించాలని, హయ్యర్ పెన్షన్ కు డబ్బులు చెల్లించిన వారికి హయ్యర్ పెన్షన్ త్వరగా మంజూరు అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలనే తదితర డిమాండ్ల సాధనకు ఈ నెల 21 న తలపెట్టిన చలో బస్ భవన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తరలి రావాలని జన్నారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు పిలుపునిచ్చారు. జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో నాయకులు గోపి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర సారధ్య కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు నెలల నుండి మేనేజింగ్ డైరెక్టర్ ని, ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ ను ఇతర సంబంధిత అధికారులను బస్సుభవన్ లో కలిసి అనేక సార్లువిజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని కానీ ఇంతవరకు పరిష్కరించలేదని అన్నారు. విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017 ఏరియర్స్, గ్రాజ్యూటీ తదితర పదవీ విరమణ ప్రయోజనాలు చేతికి అందక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారని, చాలా మంది తమకు రావలసిన డబ్బులు చూడకుండానే చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హయ్యర్ పెన్షన్ కొరకు అప్పులు తెచ్చి డీడీలు కట్టారని, ఏండ్లు గడిచి పోతున్నా, చాలా మందికి పెన్షన్ మంజూరు కాలేదని, తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 2013,2017 పేస్కేలు డాటా పూర్తి స్థాయి వివరాలు పిఎఫ్ కమిషనర్ కు పంపక పోవడం వలన పెన్షన్ తక్కువగా వస్తుందని, సరియైన వివరాలు పంపాలని అనేక సార్లు మొర పెట్టుకున్నా, బస్ భవన్ అధికారులు స్పందించడం లేదని, ఇలాంటి అనేక సమస్యలతో పదవి విరమణ పొందిన ఉద్యోగులందరూ ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన అన్నారు. సంస్థలో 30 నుండి 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని క్రమం తప్పకుండా నిబంధనల మేరకు ప్రావిడెంట్ ఫండ్ కు నెలనెలా కాంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నప్పటికి, తిరస్కరణకు గురైన వేలాది ఉద్యోగుల హయ్యర్ పెన్షన్ దరఖాస్తులను అనుమతించాలని, వారికి డిమాండ్ నోటీస్ లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజయ్య, బుచ్చిరెడ్డి గార్ల పిలుపు మేరకు లిజనవరి 20 న అన్ని రీజియన్ మేనేజర్ కార్యాలయాల వద్ద నిర్వహించే ధర్నాకు తరలి రావాలని కోరారు జనవరి 21 రోజున బస్సు భవన్ ముందు ఉదయం 12 గంటల నుండి, మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే శాంతియుత బైఠాయింపు



కార్యక్రమానికి బకాయిలు రావలసిన ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున వేలాదిగా తరలి వచ్చి ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చన్న, నారాయణ, శంకరయ్య, తిరుపతి రెడ్డి, రాయమల్లు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో వార్డు రిజర్వేషన్లు ఖరారు

## డ్రా పద్ధతిన కేటాయించిన అధికారులు - పట్టు నిలుపుకునేందుకు రాజకీయ పార్టీల వ్యూహాలు

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల్లోని వార్డులకు రిజర్వేషన్ ఖరారయ్యాయి, జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే మున్సిపల్ అధికారులతో కలసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీల పరిధిలోని 50 వార్డు కౌన్సిలర్ స్థానాలకు సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లను ఖరారు చేశారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ రాష్ట్ర యూనిట్‌గా కేటాయించగా ఆసిఫాబాద్ మున్సిపాలిటి చైర్‌పర్సన్ పదవి కోసం బీసి జనరల్ , కాగజ్‌నగర్ మున్సిపాలిటి చైర్‌పర్సన్ పదవి కోసం బీసి మహిళకు రిజర్వేషన్ కేటాయించారు.

**రెండు మున్సిపాలిటీల పరిధిలో..**
జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెండు మున్ని పాలిటీలు ఉన్నాయి. ఆసిఫాబాద్ మున్సిపాలిటిలో 20 వార్డులు ఉండగా అందులో ఎస్టీ జనరల్ 1, ఎస్టీ మహిళ 1, ఎస్సీ జనరల్ 2,ఎస్సీ మహిళ 1 ,బీసి జనరల్ 3 , బీసి మహిళ 2, జనరల్ 4 ,జనరల్ మహిళ 6 స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు.20 వార్డుల్లో మొత్తం 13,927 మంది ఓటర్లు ఉండగా ఇందులో 6,822 మంది పురుషులు,7,103 మంది మహిళలు,ఇతరులు ఇద్దరు ఉన్నారు, కాగజ్‌నగర్ మున్సిపాలిటి లో 30 వార్డులు ఉండగా ఇందులో ఎస్టీ జనరల్ 1, ఎస్సీ జనరల్ 3, ఎస్సీ మహిళ 2 ,బీసి జనరల్ 5 , బీసి మహిళ 4, జనరల్ 6 , జనరల్ మహిళ 9 స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు. 30 వార్డుల్లో మొత్తం 51,205 మంది ఓటర్లు ఉండగా ఇందులో 25,004 మంది పురుషులు,26,193 మంది మహిళ లు, ఇతరులు ఎనిమిది మంది ఓటర్లు ఉన్నారు.

**చైర్‌పర్సన్ పదవులు బీసీలకే..**
జిల్లాలోని రెండు మున్సిపాలిటీలలో చైర్ పర్సన్ పదవులు బీసీ సామాజిక వర్గానికే దక్కా యి. ఈమేరకు రిజర్వేషన్‌లు ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బీసి జనరల్‌కు కేటాయించారు. కాగజ్‌న గర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బీసి మహిళకు కేటా యించారు. దీంతో జిల్లాలోని రెండు మున్సిపాలి టీల్లో చైర్‌పర్సన్ పదవులు బీసీలనే వరించనున్నాయి.

**రాజకీయ పార్టీల సమాయత్తం..**
మున్సిపల్ ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు సైతం సమాయత్తమవుతున్నాయి. అధికార కాంగ్రె స్‌తోపాటు బీఆర్ఎస్, బీజేపీ, తదితర పార్టీలు సైతం ఈ విషయమై కసరత్తు మొదలు పెట్టాయి. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో ఎన్నికలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకు ఆయా పార్టీల నేతలు సిద్ధవుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి మున్సిపాలిటీలను గెలుచుకోవడం ద్వారా జిల్లాలో పట్టు నిలుపుకోవాలని యత్నిస్తోంది. పట్టుకోసం బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సైతం యత్నిస్తున్నారు. కాంగ్రెస్ విష యానికి వస్తే జిల్లాలోని రెండు నియోజకవర్గాలు అయిన ఆసిఫాబాద్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిర్పూర్(టి)లో బీజేపీ ఎమ్మెల్యే హరీష్‌బాబు ఉన్నారు. ఎన్నికలను ప్రజలు వ్యక్తిగతంగా పరిగణించే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికలో ఆయా పార్టీల నేతలు ఆచితూచి నిర్ణయాలు తీసుకోనున్నారు.

**ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో రిజర్వేషన్లు ఇలా..**
**వార్డుల సంఖ్య కేటాయించిన రిజర్వేషన్**
వార్డు-1 ఎస్సీ- జనరల్, వార్డు-2 బీసి- జనరల్, వార్డు-3 బీసి- జనరల్, వార్డు-4 ఎస్టీ - జనరల్, వార్డు-5 బీసి- మహిళ, వార్డు-6 జనరల్, వార్డు-7 జనరల్-మహిళ, వార్డు-8 బీసి- మహిళ, వార్డు-9 జనరల్, వార్డు-10 ఎస్సీ- జనరల్, వార్డు-11 బీసి - జనరల్, వార్డు-12 ఎస్టీ- మహిళ, వార్డు-13 జనరల్- మహిళ, వార్డు-14 జనరల్- మహిళ, వార్డు-15 జనరల్, వార్డు-16 ఎస్సీ- మహిళ, వార్డు-17 జనరల్, వార్డు-18 జనరల్- మహిళ, వార్డు-19 జనరల్- మహిళ, వార్డు-20 జనరల్- మహిళ

**కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో..**
వార్డు-1 బీసి-మహిళ, వార్డు-2 ఎస్సీ-జనరల్, వార్డు-3 బీసి-మహిళ, వార్డు-4 బీసి-మహిళ, వార్డు-5 జనరల్, వార్డు-6 జనరల్-మహిళ, వార్డు-7 జనరల్-మహిళ, వార్డు-8 జనరల్, వార్డు-9 జనరల్-మహిళ, వార్డు-10 జనరల్, వార్డు-11 జనరల్, వార్డు-12 ఎస్సీ- మహిళ, వార్డు-13 బీసి-మహిళ, వార్డు-14 జనరల్-మహిళ, వార్డు-15 బీసి- జనరల్, వార్డు-16 బీసి- జనరల్, వార్డు-17 బీసి- జనరల్, వార్డు-18 జనరల్-మహిళ, వార్డు-19 ఎస్సీ- మహిళ, వార్డు-20 జనరల్-మహిళ, వార్డు-21 జనరల్-మహిళ, వార్డు-22 బీసి- జనరల్, వార్డు-23 జనరల్-మహిళ, వార్డు-24 జనరల్, వార్డు-25 ఎస్సీ-జనరల్, వార్డు-26 జనరల్, వార్డు-27 జనరల్-మహిళ, వార్డు-28 ఎస్సీ-జనరల్, వార్డు-29 బీసి- జనరల్, వార్డు-30 ఎస్టీ-జనరల్.ర



# చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

**కుభీర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో శనివారం సీఎం కప్ క్లస్టర్ స్థాయి 2వ అడిషన్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల పోటీలను ఎంపీడీవో గంగా సాగర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యానికి, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓటమిని పూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విజయ్ కుమార్, పాఠశాల హెచ్ఎం సట్ల గంగాధర్, ఎస్సై కృష్ణారెడ్డి, పీడి క్రాంతి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను

# వెంటనే పూర్తి చేయాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డివో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మున్సిపల్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్‌ల రిజర్వేషన్ ఖరారు

## గతవారం ఓటర్ జాబితా లిస్టుల ప్రక్రియ పూర్తి

**ఖానాపూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో శనివారం రిజర్వేషన్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిల్ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను జిల్లాకలెక్టర్ శనివారం విడుదల చేశారు. ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ జనరల్, ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో 12 వార్డులు ఉండగా ఒకటవ వార్డు జనరల్ మహిళ, రెండవ వార్డ్ ఎస్సీ, మూడవ వార్డు జనరల్ మహిళ, నాలుగవ వార్డు జనరల్, ఐదవ వార్డు ఎస్సీ మహిళ, ఆరో వార్డు బీసీ జనరల్, ఏడవ వార్డు బీసీ జనరల్, 8వ వార్డు జనరల్ మహిళ, 9 వ వార్డు జనరల్ మహిళ, పదవ వార్డు బీసీ మహిళ, 11వ వార్డు జనరల్, 12 వ వార్డు ఎస్టి ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఖానాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ల రిజర్వేషన్లపై కొన్ని వార్డులలో సంబరాలు జరుపుకుంటే మరికొన్ని వార్డులలో నిరాశ ఎదురైంది ఖానాపూర్ మున్సిపల్‌లోని అతి ఎక్కువ మెజారిటీ గల ముస్లిం జనాభా ఉన్న 5వ వార్డు లో ఎస్సీ మహిళ 12వ వార్డులో ఎస్టి రిజర్వేషన్ రావడంతో అక్కడి నాయకులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు రానున్న కొద్ది రోజులలో ఖానాపూర్ మున్సిపల్ రెండవసారి మున్సిపల్ ఎన్నికలకు ముందుకు వెళుతున్నది.

# మున్సిపల్ రిజర్వేషన్ ఖరారు

**లక్షెట్టిపేట, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన మున్సిపల్ చైర్మన్, వార్డు రిజర్వేషన్లలో లక్షెట్టిపేట చైర్మన్ ఎస్సీ జనరల్‌గా కేటాయించారు. 15 వార్డులు ఉండగా జనరల్ 8, ఎస్టీ 1, ఎస్సీ 3, బీసీ 3 స్థానం కేటాయించారు.

**వార్డుల వారిగా రిజర్వేషన్ వివరాలు...**
1వ వార్డ్ బీసీ జనరల్, 2వ వార్డ్ ఎస్సీ మహిళ, 3వ వార్డ్ జనరల్,4వ వార్డ్ జనరల్ మహిళ, 5వ వార్డ్ ఎస్సీ, 6వ వార్డ్ మహిళ, 7వ వార్డ్ ఎస్టీ జనరల్, 8వ వార్డ్ జనరల్ మహిళ, 9వ వార్డ్ జనరల్, 10వ వార్డ్ జనరల్ మహిళ, 11వ వార్డ్ బీసీ, 12వ వార్డ్ జనరల్ మహిళ, 13వ వార్డ్ ఎస్సీ జనరల్, 14వ వార్డ్ జనరల్, 15వ వార్డ్ బీసీ మహిళగా కేటాయించారు.



# నాగోబా దేవతకు పూజలు చేసిన మడవి వంశీయులు



**నార్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం ఖైరదట్వా గ్రామంలోని మడవి వంశీ యులు డెబ్‌మాల్లకు ఎడ్ల బండ్లు, కాలినడకన వెళ్లి ఆరాధ్యదైవమైన నాగోబా దేవతకు సంప్రదాయ పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. జామడ గ్రామంలో మడవి వంశీయులకు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం ఖైరదట్వా గ్రామంలోని నాగోబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు కటోడ మడవి చిత్రు, మడవి జంగు పటేల్ తెలిపారు. పుష్యమాసంలో నాగోబాకు తమ సాంప్రదాయ పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకోవడం ఆనావాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మడవి గోవిందరావు, మడవి మోతిరామ్, మడవి జైవంతరావు, మర్ప జాకు, వంశీయులు ఉన్నారు.

# దారులన్నీ... కేస్లాపూర్ వైపే...!

నాగోబా.. ఆదివాసీల ఆరాధ్యదైవం. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరంగా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే జాతర వారం రోజుల పాటు కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టితో పాటు నలుగురు మంత్రులు హాజరుకానున్నారు. మరోవైపు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.








- దక్కన్‌పీఠ భూమి గిరిజన ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా
- నేడు రాత్రి నాగోబాకు మహాపూజ
- కొండకోనల్లో వెలసిన నాగోబా
- ఇప్పటికే చేరుకున్న మెస్రం వంశీయులు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- 22న ఆలయ ఆవరణలో దర్బార్
- హాజరుకానున్న డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ
- తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల తరలిరానున్న భక్తులు
- 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- 100 సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- నాగోబా జాతర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
నాగోబా.. ఆదివాసీల ఆరాధ్యదైవం. రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన కేస్లాపూర్ జాతర నేటి నుంచి షురూ కానుంది. మెస్రం వంశీయుల మహాపూజతో ఈ ఘట్టం ప్రా రంభం కానుంది. ఇప్పటికే ఆలయాన్ని సర్వాంగసుందరం గా ముస్తాబు చేశారు. పుష్యమాస అమావాస్య పురస్కరిం చుకుని ఆదివారం అర్ధరాత్రి పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకించనున్నారు. అనంతరం మొదలయ్యే వారం రోజుల పాటు అధికారికంగా కొనసాగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడిం చారు. మహాపూజకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే లు, ఇతర అధికారులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. 22న నిర్వహించనున్న దర్బార్ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గిరిజన శాఖ మంత్రి లక్ష్మణ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండ సురేఖ విచ్చేయనున్నారు. ఆలయ సమీపంలో హెలీప్యాడ్‌ను సైతం సిద్ధం చేశారు. మరోవైపు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.




**నేటి సంప్రదాయ పూజలివే..**
ఇప్పటికే కేస్లాపూర్లోని మర్రి చెట్టు వద్దకు చేరుకున్న మెస్రం వంశీయులు మూడు రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహి స్తున్నారు. ఉదయం నాగోబా మురాడి నుంచి వంశ పెద్దలు నాగోబా ప్రతిమలు, పూజ సామగ్రితో శోభాయాత్రగా ఆలయానికి చేరుకుంటారు. 22 కితలకు చెందిన వంశ మహిళలు కుండల్లో కోనేరు నుంచి నీటిని తీసుకువస్తారు. ఆలయం పక్కనే ఉన్న పాత పుట్టను వంశ అల్లుళ్లు తొలగిస్తారు. ఆడపడుచులు కొత్త పుట్టలు తయారు చేస్తారు. అనంతరం ఆ మట్టితో ఉండలు చేసి సతీదేవత ఆలయంలో బౌలను తీర్చిదిద్దుతారు. ఈ ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగుతుంది. అనంతరం గోవడ్ వద్దకు చేరి మహాపూజ, సంప్రదాయ పూజలు నిర్వహిస్తారు.

**మహాపూజ ఇలా..**
సంప్రదాయ పూజలు ముగించాక మెస్రం వంశీయులు హస్తిన మడుగు నుంచి తీసుకువచ్చిన పవిత్ర గంగాజలంతో నాగోబాను అభిషేకిస్తారు. అర్ధరాత్రి మహాపూజ చేస్తారు. ఈ తంతులో మెస్రం వంశ పెద్దలకు తప్ప ఇతరులకు అనుమతి లేదు. అనంతరం హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులకు హారతి ఇచ్చి జాతర ప్రారంభమైనట్లు వంశీయులు ప్రకటిస్తారు.

**కొత్త కోడళ్ల బేటింగ్...**
రాత్రి ఒంటి గంట తరువాత మెస్రం వంశ కొత్త కోడళ్లతో బేటింగ్ ఉంటుంది. తెల్లవారుజము వరకు కొనసాగుతుంది.


**పూర్తయిన ఏర్పాట్లు...**
జాతరకు సంబంధించి ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు వెల్లడించారు. భక్తులు, మెస్రం వంశీయుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు, స్నానపు గదులను పలుచోట్ల అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పు డు పారిశుధ్య పనులు చేపట్టేలా సిబ్బందిని కేటాయించారు. దర్బార్ హాల్ పక్కన ప్రభుత్వ స్టాళ్లు, గ్రామ పొలిమేరలో ఆర్టీసీ తాత్కాలిక బస్టాండ్‌ఋ ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్-ఉట్నూర్ మార్గంలో నడిచే అన్ని బస్సులను వయా కేస్లాపూర్ మీదుగా వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు అర్టీసీ అధికారులు వెల్లడించారు. జాతరకు 600 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పా టు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక దర్బార్ హాల్లో పోలీసు సిబ్బందితో ఇటీవల సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ 24 గంటలు ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. జాతర పరిసర ప్రాంతాల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం జాతర ఏర్పాట్లు, పోలీసు క్యాంప్‌ను పరిశీలించారు.





# యూట్యూబ్‌లో తమన్నా సెన్సేషన్..

మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన గ్లామర్, డ్యాన్సులతో అందరినీ షేక్ చేసిన సాంగ్ ఆజ్ కీ రాత్. 2024లో బాలీవుడ్ లో వచ్చిన స్త్రీ2 సినిమా బ్లాక్ బస్టర్ గా నిలవడానికి ఈ పాట కూడా ఒక కారణం. సోషల్ మీడియాలో రీల్స్ రూపంలో మోత మోగించిన ఈ సాంగ్, ఇప్పుడు యూట్యూబ్ లో ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. తాజాగా ఆజ్ కీ రాత్ వీడియో సాంగ్ 100 కోట్ల వ్యూస్ ను క్రాస్ఆజ్ కీ రాత్ సాంగ్ అరుదైన రికార్డును అందుకున్న కారణంగా తమన్నా సోషల్ మీడియాలో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. తన ఆనందాన్ని తెలియచేస్తూ తమన్నా ఓ వీడియోను పోస్ట్ చేయగా, ఆ వీడియోలో సాంగ్ షూటింగ్ నాటి బిహైండ్ సీన్స్ క్లిప్స్ ను షేర్ చేశారు. ఈ సాంగ్ ఫస్ట్ వ్యూ నుంచి 1 బిలియన్ వ్యూస్ వరకు ఎంతో ప్రేమను కురిపించినందుకు తమన్నా అందరికీ థ్యాంక్స్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.తమన్నా పోస్ట్ చేసిన వీడియోలో షాట్ పూర్తయ్యాక కొరియోగ్రాఫర్ విజయ్ గంగూలీ చాలా బాగా వచ్చింది. కానీ మరో టేక్ చేద్దామా అనగా, తమన్నా సరదాగా నో అని అరిచిన క్లిప్ ఇప్పుడు ఫ్యాన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఇక సినిమా విషయానికొస్తే రాజ్‌కుమార్ రావు, శ్రద్ధా కపూర్ జంటగా నటించిన స్త్రీ సినిమాకు అమర్ కౌశిక్ దర్శకత్వం వహించగా, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లను అందుకుని ఆ ఏడాదిలోని అతి పెద్ద హిట్లలో ఒకటిగా నిలిచింది.ఈ పాటకు సచిన్- జిగర్ మ్యూజిక్ అందించగా, మధుబంతి బాగ్చి, దివ్య కుమార్ ఆలపించారు. అమితాబ్ భట్టాచార్య ఆజ్ కీ రాత్ సాంగ్ కు సాహిత్యం అందించారు. ఇక తమన్నా విషయానికొస్తే ఆమె ప్రస్తుతం సిద్దార్థ్ మల్హోత్రా హీరోగా దీపక్ మిశ్రా దర్శకత్వంలో తెరకెక్కుతున్న వీవీఏఎన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్ అనే మూవీని రిలీజ్ కు రెడీ చేస్తున్నారు. మే 15న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఏదేమైనా తమన్నా ఓ వైపు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఐటెం సాంగ్స్ కూడా చేస్తూ తన క్రేజ్ ను పెంచుకుంటున్నారు.



# శ్రీలీల బాలీవుడ్ టార్గెట్ ఫిక్స్!

ఉన్నపళంగా శ్రీలీల బాలీవుడ్ కి ఎందుకు వెళ్లింది? అవకాశాలు వచ్చినా, తీసుకున్న అడ్వాన్సులు కూడా వెనక్కి ఇ చ్చేసి మరీ హిందీ సినిమాల వైపు మళ్లింది? అమ్మడిలో ఈ సడెన్ ఛేంజ్ చూసి అభిమానులు సహా ప్రేక్షకులు షాక్ అయ్యారు. తెలుగు అవకాశాలను వదులకుని బంగారంలాంటి భవిష్యత్ ను నాశనం చేసుకుంటుందనే ఊహగానాలు వ్యక్తమయ్యాయి. దీనికి కారణంగా బాలీవుడ్ లో స్థిరపడాలి...భవిష్యత్ ని అక్కడే నిర్దేశించుకుని ముందుకు సాగుతుందని అతా అనుకున్నారు. కానీ అసలు కారణం అది కాదు. తెలుగు సినిమాల్లో నటిస్తే తనకు ఫ్యూచరే ఉండదని అమ్మడు ముందుగానే గెస్ చేసి బాలీవుడ్ కి వెళ్లినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే టాలీవుడ్ లో శ్రీలీల ఇంకా పూర్తి స్థాయిలో హీరోయిన్ గా స్థిరపడలేదు. కెరీర్ ని ఇంకా నిర్మించుకునే ప్రయత్నాల్లోనే ఉంది. కొన్ని సినిమాల్లో హీరోయిన్ గా నటించిన ఆ పాత్రాలు తనలో మాస్ కోణాన్ని హైలైట్ చేసాయి తప్ప హీరోయిన్గా ఐడెంటిటీని తీసుకురాలేదన్నది కాదనలేని నిజం. అదే సమయంలో ఐటం పాటల్లో కూడా నటించింది. దీంతో గ్లామర్ పాత్రల్లో అవకాశాలు పుంజుకుంటున్నాయి. అప్పటికే కొన్నిసినిమాల్లో గ్లామర్ గా కని పించడం..`పుష్ప 2` లో ఐటం పాట ఆటలో అలరించడం తెలిసిందే. దీంతో ఆ తరహా పాత్రలు టాలీవుడ్ లో ఊపందుకున్నాయి.అలాగని హీరోయిన్ అవకాశాలకు దూరం కాలేదు. అమ్మడు ఎంత ప్రయత్నిస్తున్నా? మెయిన్ లీడ్ కి ప్రమోట్ అవ్వడం లేదు. సెకెండ్ లీడ్ లోనే దర్శకులు తీసుకుంటున్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్ లో ఇంకా కింద స్థాయి పాత్రలే పోషించాల్సి ఉంటుంది. గ్లామర్ డాల్ గానే ప్రేక్షకుల్ని కలకాలం అలరించాల్సి ఉంటుంది. వీటన్నింటి అమ్మడు మైండ్ లో రివైండ్ చేసుకుని కెరీర్ లో ఇంత వరకూ తానెంత సక్సస్ అయింది? సాధించాల్సింది ఏంటి? ప్రస్తుతం టాలీవుడ్ లో తాను ఎలాంటి స్థానంలో కొనసాగుతుంది? ఇవన్నీ కూలంకుశంగా విశ్లేషించుకుంది.దీంతో భవిష్యత్ మొత్తం కళ్ల ముందు కనిపించింది. అదే సమయంలో టాలీవుడ్ లో సినిమాలు చేయ కూడదని, బలమైన నిర్ణయం తీసుకుంది. దీంతో వచ్చిన హీరోయిన్ అవకాశాలు సైతం వదలుకుని బాలీవుడ్ సినిమాలకు డేట్లు ఇచ్చింది. ప్రస్తుతం హిందీలో రెండు సినిమాల్లో నటిస్తోంది. `ఆషీకీ` ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అవుతోన్న పార్ట్ 3లో నటిస్తోంది. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న చిత్రమిది. ఇం దులో హీరోతో ఇంటిమేట్ సన్నివేశాల్లోనూ అమ్మడు ఎక్కడా తగ్గలేదనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో జరుగుతోంది. దీన్ని బట్టి శ్రీలీల పాత్ర డిమాండ్ చేసిం దంటే? ఎందాకైనా వెళ్తుంది? పనిగట్టుకుని గ్లామర్ డాల్ ని చేద్దామంటే మాత్రం ససేమేరా అంటోంది అన్నది అర్ధమవుతుంది.



# ఈ ఆటలో అందరూ దోషులే

"అది పంటైనా, కలుపైనా.. పాపమైనా, పుణ్యమైనా.. ఒక మనిషి తను నాటింది అతనే కోసుకోవాల"ని అంటున్నారు తమిళ హీరో ధనుష్. ఆయన ప్రధాన పాత్రలో 'డీ54' (వర్కింగ్ టైటిల్) అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. విఘ్నేశ్ రాజా దర్శకత్వం వహిస్తున్నారు. మమితా బైజు కథానాయిక. తాజాగా ఈ సినిమాకు 'కర' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "ఈ ఆటలో ప్రతి ఒక్కరూ దోషులే.. కాకపోతే కారణే వేర్వేరు" అనే వ్యాఖ్యను జోడించింది. 'నా పేరు కరసామి. అందరూ నన్ను కర అని పిలుస్తారు' అంటూ ధనుష్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటోంది. గ్రామీణ నేపథ్యంలో తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో జయరామ్, సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్ నిర్మిస్తుంది.



# ఓటీటీలోకి కిచ్చా సుదీప్ 'మార్క్'..

కన్నడ నటుడు సుదీప్ హీరోగా నటించిన యాక్షన్ డ్రామా మూవీ 'మార్క్' విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించిన ఈ సినిమా గతేడాది డిసెంబర్ 25న బాక్సాఫీసు ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇప్పడీ చిత్రం ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జనవరి 23 నుంచి జియోహాట్‌స్టార్ వేదికగా తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.



# ఆమెకే అందలం



- కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్ల ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు మహిళలకే
- నాలుగు బీసీలకు ■ ఒక మున్సిపాలిటీ ఎస్సీలకు...
- మందమర్రికి ఎన్నికలు లేనట్లే ■ తారుమారైన ఆశలు
- అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం తీవ్ర పోటీ
- మూడు మున్సిపాలిటీల్లో భారీగా బీజేపీ ఆశావహులు
- మేము సైతం అంటూ బీఆర్ఎస్, ఎంఐఎం బరిలోకి

(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
పురపాలక సంఘాల ఎన్నికలకు సంబంధించి చైర్మన్ పదవులు కౌన్సిలర్ల పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ప్రధాన రాజకీయ పక్షాలు అభ్యర్థుల వేటలో పడ్డాయి. ఎన్నికల నోటిఫికేషన్ సైతం ఈ వారంలోనే వెలువడే అవకాశం ఉండడంతో... అంతకుముందే అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ప్రధాన రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో.. పురపాలక సంఘాల ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 11 మున్సిపాలిటీలు ఒక మున్సిపల్ రేషన్ ఉన్నాయి. కీలకమైన పురపాలక సంఘాల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా అభ్యర్థుల ఎంపికకు పావులు కదుపుతున్నాయి. అయితే ఉమ్మడి జిల్లాకు సంబంధించి 11 మున్సిపాలిటీలకు గాను ఆరు పురపాలక సంఘాలకు మహిళ చైర్ పర్సన్లు రాబోతున్నారు. నాలుగు మున్సిపాలిటీలను బీసీలకు కట్టబెట్టారు. ఒకచోట మాత్రం ఎస్సీలకు రిజర్వు చేశారు. సుప్రీంకోర్టులో కేసు నేపథ్యంలో తూర్పు జిల్లాలోని మందమర్రి మున్సిపాలిటీకి ఎన్నికలు జరగడం లేదు. ఖానాపూర్ భైంసా మున్సిపాలిటీ లను జనరల్ కు కేటాయించారు. మరో నాలుగు జనరల్‌కు కేటాయించినప్పటికీ ఆస్థానాలను మహిళలకు పరిమితం చేశారు. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మహిళలకు పెద్దపీట వేసినట్లు అయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి చైర్మన్‌ల రిజర్వేష న్లను ప్రభుత్వం ఖరారు చేసింది కీలకమైన ఆదిలాబాద్ పురపాలక సంఘం జనరల్ మహిళలకు కేటాయించారు అలాగే నిర్మల్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి పురపాలక సంఘాలు సైతం జనరల్ మహిళల కు ఖరారు చేశారు. ఖానాపూర్ భైంసా పుర పాలక సంఘాలు జనరల్ స్థానాలుగా ఖరారు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇక ఆసిఫాబాద్ కాగజ్‌నగర్ చెన్నూర్ బీసీలకు కేటాయించగా... ఇందులోనూ కాగజ్‌నగర్, చెన్నూర్ స్థానాలను బిసి మహిళలకు ఖరారు చేశారు. ఆసిఫా బాద్ పురపాలక సంఘానికి తొలిసారిగా ఎన్నికలు జరుగు తున్న నేపథ్యంలో ఈ స్థానాన్ని బిసి జనరల్ కు కేటాయించడం గమనార్హం. కాగా మందమర్రి పురపాలక సంఘం ఎన్నికల వ్యవహారం సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నందున ఈసారి కూడా ఎన్నికలు నిర్వహించే అవకాశం లేకుండా పోయింది. మంచిర్యాల కార్పొరేషన్ బీసీలకు గతంలో పురపాలక సంఘంగా ఉన్న మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీలతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని గ్రామాలను కలిపి కొత్తగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరే షన్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని బిసి జనరల్ కు కేటాయించారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్‌పై పాగా వేసేందుకు ప్రధాన రాజకీయ పక్షాలు అప్పుడే కసరత్తు మొదలుపెట్టాయి. మున్సిపల్ చైర్ పర్సన్లు కౌన్సిలర్ల రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఇలాగైనా ఆ స్థానాలపై పట్టు సాధించేందుకు ప్రధాన రాజకీయ పక్షాలు కసరత్తు మొదలుపెట్టాయి కౌన్సిలర్ల అభ్యర్థులతో పాటు చైర్మన్ అభ్యర్థులను ఖరారు చేయడంలో ప్రధాన రాజకీయ పార్టీలు తలమునకలు అవుతున్నాయి ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే అభ్య ర్థులను ఖరారు చేస్తే ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని రాజకీయ పార్టీలు భావిస్తు న్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ టికెట్లకు తీవ్ర పోటీ కని పిస్తున్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కావడంతో సాధారణ ఓటర్లు సహజంగానే అధికార పార్టీ వైపు కాస్త మొగ్గ చూపే అవకాశం ఉన్నందున కాంగ్రెస్ టికెట్ల కోసం ఆశావాహుల సంఖ్య విపరీతంగా పెరిగిపోతు న్నది. మరోవైపు నిర్మల్ ఆదిలాబాద్, కాగజ్‌నగర్ పురపాలక సంఘాల్లో బిజెపి తరపున పోటీ చేసేందుకు భారీగానే అభ్యర్థులు ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఇక భారత్ రాష్ట్ర సమితి ఆదిలాబాద్, ఆసిఫాబాద్ పురపాలక సంఘంపై కన్నేసింది. మరోవైపు ఎంఐఎం పార్టీ భైంసా పురపాలక సంఘాన్ని మరోసారి చేజిక్కించుకోవాలన్న సంకల్పంతో పావులు కదుపుతున్నది. మరోవైపు నిర్మల్ ఆదిలాబాద్ ఆసిఫాబాద్ మున్సిపాలిటీలలో మెజారిటీ సీట్లను సాధించే దిశగా వ్యూహాత్మకంగా ఆ పార్టీ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# రెండు గంటల్లోనే బైక్ దొంగతనం కేసును చేధించిన పోలీసులు



కాగజ్‌నగర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)
కేవలం రెండు గంటల్లోనే బైక్ దొంగతనం కేసును చేధించిన పోలీసులు.. బహిరంగ ప్రదేశాల్లో పార్క్ చేసే వాహనదారుల అప్రమత్తత అవసరమని హెచ్చరిస్తూనే, దొంగతనానికి గురైన బైక్‌ను కేవలం రెండు గంటల వ్యవధిలోనే రికవరీ చేసి కాగజ్‌నగర్ రూరల్ పోలీసులు తమ సమర్థతను చాటుకున్నారు. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన నాయిని లచ్చన్న శనివారం ఉదయం కాగజ్‌నగర్ మండలం వంజిరి శివారులో జరిగే మేకల వారసంతకు వచ్చారు. తన హీరో స్ప్లెండర్ ప్లస్ (౬+20 0069) వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి సంతలోకి వెళ్లారు. తిరిగి వచ్చి చూసేసరికి బైక్ కనిపించకపోవడంతో లచ్చన్న హుటాహుటిన పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదును స్వీకరించిన ఎస్సై సందీప్ కుమార్ తక్షణమే రంగంలోకి దిగారు. సంత పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను నిశితంగా పరిశీలించగా, అనుమానితుడి ఆచూకీ లభించింది. ఈ క్రమంలో కాగజ్‌నగర్ మండలం చింతగూడ గ్రామానికి చెందిన పోల్క వెంకటేష్ (34) అనే వ్యక్తి బైక్‌ను దొంగిలించినట్లు గుర్తించి, అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి సుమారు లక్ష రూపాయల విలువైన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చోరీ జరిగిన అతి తక్కువ సమయంలోనే కేసును ఛేదించినందుకు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ రూరల్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై సందీప్ కుమార్, కానిస్టేబుల్స్ గుర్లే రమణంద్, జె. అంకుష్, జె. శంకర్, హోం గార్డ్ దీపక్‌లను ఆమె అభినందించారు. వాహనదారులు తమ వాహనాలను పార్క్ చేసేటప్పుడు సరైన లాకింగ్ సిస్టమ్ ఉపయోగించాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.



## నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు ఘన సన్మానం

జైనూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులు ఉప సర్పంచ్లుగా గెలుపొందిన వారిని శనివారం ఘన సన్మానం చేశారు. సన్మాన కార్యక్రమం జైనూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేరు వేరు సందర్భంలో నిర్వహించగా నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచ్లకు శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా నూతన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు కృషి చేయాలని నాయకులు సూచించారు. సన్మానం పొందిన వారిలో సర్పంచులు కనక ప్రతిభ వెంకటేష్, మడావి మనోహర్, రాందాస్, మరప రవీందర్, అనసూయ అర్జున్, నిర్మల భాయి శేష పాల్, ఉయిక చందు, జాదవ్ విటల్, కొముర లక్ష్మి బాలాజీ, పెందుర్ కౌసల్య సేకు, గురుల గంగాసాగర్, కోయిక చందన్ షావ్, తొడసం రాజేందర్, జాదో జానా బాయి గణపతి, భుజంగ రావు, దుర్వాసింధు, లచు పటేల్ లు తదితరులు ఉండగా వీరిని సన్మానం అనంతరం స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖిద్ అహ్మద్, సీనియర్ నాయకులు మెస్రం అంబాజీ రావు, సన్ రైస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ ఎంపీటీసీ అజ్జులాల, పార్టీ మండల ఉపాధ్యక్షుడు పెందుర్ ప్రకాష్, ఆత్మ చైర్మన్ రమేష్, మండల నాయకులు షేక్ రహీం, కోట్నాక్ దావలత్ రావు, షేక్ మజర్, మర్సుకోల సుదర్శన్, దుర్రే సుభాష్,వెంకటీ,భుజంగ రావు, దత్త ఆనంద్,షేక్ ఫైసల్,మహేమూద్ తదితరులున్నారు.

### చనాక - కొరాట పంప్ హౌస్, బ్యారేజీ వద్ద

## ర్యాలీలకు, నిరసనలకు అనుమతి లేదు

### జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

### జైనథ్ సిఐ శ్రావణ్

జైనథ్, జనవరి 17 (ప్రభాత సమాచారం)



జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నం దున, ముందస్తు పోలీసు అనుమతులు లేనిదే ర్యాలీల కు నిరసనలు చేయరాదని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని జైనథ్ సిఐ శ్రావణ్ తెలి పారు. చనాక - కొరాట పంపు హౌస్ వద్ద కానీ బ్యారే జ్ వద్ద కానీ నిరసనలకు తెలియజేయడానికి, బైక్ ర్యాలీలు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని, పోలీసు ముందస్తు అనుమతులు లేకుండా వీటి ని చేస్తూ ఉన్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసు కోబడతాయని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాథం కలిగించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్ప వని హెచ్చరించారు. యువత కేసుల బారిన పడిన ట్లయితే ఉద్యోగ అవకాశాలలో విదేశాలకు వెళ్లేలా పాస్ పోర్ట్ రాకుండా ఇబ్బందులు ఎదుర్కొన వలసి వస్తుంద ని, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనుమ తులు లేని నిరసన కార్యక్రమాలకు పాల్గొనకుండా ఉం డాలని సూచించారు. ప్రజల రక్షణ భద్రత బాధ్యతలను పోలీసు వ్యవస్థ సక్రమంగా నిర్వహిస్తుందని, వాటికి భంగం కలిగేలా ప్రవర్తించవద్దని తెలిపారు. శాంతిభద్ర తల పరిరక్షణ కోసం జిల్లా పోలీసు వ్యవస్థ ప్రజల ధన,మాన, ప్రాణ రక్షణకు కృషి చేస్తుందన్నారు.

## రోడ్డు భద్రతలో రాజీ పడవద్దు : శ్రీరాంపూర్ సీఐ శ్రీలత




శ్రీరాంపూర్,
జనవరి 17 (ప్రభాత సమాచారం)
రోడ్డు భద్రతలో వాహనదారు లు రాజీ పడవద్దని శ్రీరాంపూర్ సీఐ శ్రీలత పిలుపునిచ్చారు. సింగరేణి వీ టీసీలో రోడ్డు భద్రతపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని కోరారు. ప్రస్తుత కాలంలో దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అతి పెద్ద సమస్యగా మారాయన్నారు. దీనికి కారణం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమేనని తెలిపారు. ప్రభుత్వాలు, అధి కారులు ఎన్నో చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అయినా ప్రమాదాలకు చెక్ పెట్టలేకపోతున్నామని, వాహనదారుల్లో అవగాహన ఉంటే జీరో ప్ర మాదాల దిశగా పయణించవచ్చని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు పెట్టుకోవాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

కాగజ్‌నగర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)
కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీనగర్ వార్డు నంబర్ 10,11లలో సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా తాను మంజూరు చేయించిన 25 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలాజీనగర్‌లో డ్రైనేజీ, తాగునీటి సమస్య అధికంగా ఉందని,కాగజ్ నగర్ పట్టణంలో పూర్తిస్థాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అలాగే త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు కొత్తగా నిర్మించనున్నామని, తద్వారా తాగునీటి సమస్యకు పరిష్కారం కనుగొంటామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, భాజపా పట్టణ అధ్యక్షులు ఆర్మీ శివ కుమార్, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ వీరభద్ర చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి, మాజీ కౌన్సిలర్ సింధం శ్రీనివాస్, శ్రీనివాస్, దేశ్ ముఖ్ శ్రీనివాస్, పోలడీ హనుమంత్ రావు పాల్గొన్నారు.



# డెమ్మేల రాజుల గుట్టలో మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

## ప్రజా పాలనలో ప్రగతి ప్రస్థానం - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

ఆదివాసుల ఆరాధ్య దైవం డెమ్మేల రాజు కొలువు దీరిన డెమ్మేల రాజుల గుట్టను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ పటేల్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు. ఉట్నూర్ మండలం దమ్మన్నపేట నర్సాపూర్ జేలో అటవీ ప్రాంతంలో ఉన్న డమ్మేల రాజుగుట్ట వద్ద గ్రామ పెద్దలతో కలిసి సంప్రదాయ పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివాసుల సంస్కృతి-సంప్రదాయాలు అపారంగా పవిత్రమైనవి, అడవుల్లో కొలువై ఉన్న ఆదివాసీ దేవతలకు సామాజిక హక్కుల క్రింద పట్టాలు కల్పించిందుకు చర్యలు తీసుకొంటామన్నారు. యువత మన వారసత్వాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. తాను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత ఈ ప్రాంతంలో రూ.5 లక్షల వ్యయంతో సోలార్ లైట్లు అమర్చామన్నారు. తాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, కల్లూర్గుడా గ్రామ పటేల్ ఆత్రం సోనేరావు, సర్పంచులు ఆత్రం తిరుపతి, సోయం భారత్, ఆత్రం జాలింషా, ఉపసర్పంచ్ మాధవి లక్ష్మణ్, మాజీ సర్పంచులు ఆత్రం మాధవ్, ఆత్రం రాహుల్, కనక, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం స్థానిక ఉట్నూర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లా ఆదిలాబాద్ లో కోట్లాది రూపాయలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. చానక కోరటా బ్యారేజ్ కి రాంచందర్ రెడ్డి, స్వర్ణ ప్రాజెక్టు కి నర్సా రెడ్డి పేరును సీఎం రేవంత్ రెడ్డి నామకరణం చేసినట్లు పేర్కొన్నారు. సదర్ మట్ బ్యారేజ్‌కి వైఎస్సార్ పేరును పరిశీలనలో ఉందని తెలిపారు. ఖానాపూర్, నిర్మల్, ముదోల్ మున్సి పాలిటీలకు 45కోట్ల నిధులను విడుదల చేసినట్లు సీఎం ప్రక టించారని, త్వరలో సీఎం జిల్లాకు వచ్చే అవకాశం ఉందని, ఆసియాలోనే రెండవ అతిపెద్ద జాతర అయిన నాగోబా జాతరకు 22కోట్ల నిధులను సీఎం విడుదలపై ప్రకటించడం హర్షణీయమన్నారు. సదర్ మట్ ప్రాజెక్టు ఏర్పాటుతో 18వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని, ఖానాపూర్ నియోజక వర్గానికి 13వేలు, కోరుట్ల నియోజకవర్గానికి 5 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. సదర్ మట్ కి ప్రత్యేక కెనాల్ నిర్మాణానికి, సరస్వతి కెనాల్ మరమ్మతులు, ఖానాపూర్ కేంద్రంగా డిగ్రీ కాలేజ్, రెండో విడతలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు తనవంతుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదే విధంగా ఆసిఫాబాద్ జిల్లాలోని తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం ప్రభుత్వం తగు కృషి చేస్తుందన్నారు. నేడు నాగోబా మహాపుజతో జాతరకు ప్రారంభం అవుతుందని, 22న చేపట్టే దర్బార్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ట్రైబల్ మినిస్టర్ లక్ష్మణ్, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండ సురేఖ హాజరు అవుతున్నారని తెలిపారు.



# కేస్లాపూర్ నాగోబా జాతరకు ఏర్పాట్లు పూర్తి


## మహా పూజలు, నాగోబా దర్బార్ వివరాల వెల్లడి





**ఆదిలాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కేస్లాపూర్ నాగోబా జాతర మహోత్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేస్రం వంశీయులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోబా ఆలయ పీఠాధిపతి మేస్రం వెంకట్రావు పటేల్ మాట్లాడుతూ, జాతరలో భాగంగా నిర్వహించనున్న మహా పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు, నాగోబా దర్బార్‌కు సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. జాతర ప్రారంభం సందర్భంగా సంప్రదాయబద్ధంగా అభిషేకాలు, పవిత్ర గంగాజలంతో మహా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా దర్బార్ కార్యక్రమం ద్వారా గిరిజనుల సమస్యలను చర్చించి పరిష్కార దిశగా ప్రభుత్వానికి వినతులు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. మేస్రం వంశీయుల ఆచార సంప్రదాయాల ప్రకారం జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రవాణా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కేస్లాపూర్ నాగోబా జాతరను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు, భక్తులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సహకరించాలని మేస్రం వంశీయులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నాగోబా జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మేస్రం వంశీయులు చిన్ను పటేల్, కోసు, ఆనందరావు, దేవా రావు, శేఖర్, తుకారం, సంతోష్ (కేస్లాపూర్ సర్పంచ్) తదితరులు పాల్గొన్నారు.





## కుమ్రంభీం ఆసిఫాబాద్

# జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే బదిలీ

## నూతన కలెక్టర్‌గా హరిత

**ఆసిఫాబాద్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న వెంకటేష్ ధోత్రేను విద్యాశాఖ స్పెషల్ సెక్రెటరీగా బదిలీ చేశారు. దీంతో, హరిత ఆసిఫాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ బదిలీలు రాష్ట్ర పరిపాలనలో కీలక మార్పులను సూచిస్తున్నాయి.

## ఉట్నూర్ అదనపు

# ఎస్పీ కాజల్ సింగ్ బదిలీ

**ఉట్నూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ శనివా రం బదిలీ అయ్యారు. గత సంవత్సరం జనవరి 1 తేదీన ఉట్నూర్ ఏఎస్పీగా బాధ్యతలను స్వీకరించిన ఆమె సెప్టెంబర్ 19న అదనపు ఎస్పీగా పదోన్నతి పొందారు. సాధారణ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ డీసీపీ 2గా బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి సామాజిక స్పృహతో స్పందించే ఉత్సహం, అవినీతి, అక్రమాలు వెలికితీసే ధైర్యం, ప్రశ్నించే తత్వం ప్రజా సమస్యలను వెలికితీసి పాత్రికేయ వృత్తిలో రాణించాలనే ఆసక్తి మీలో ఉందా.. ఆ అవకాశాన్ని ప్రభాత సమాచారం దినపత్రిక కల్పిస్తుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలోని మండల కేంద్రాల్లో, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో విలేకరులుగా పనిచేసేందుకు ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

సయ్యద్ కరీం, ఎడిటర్ - ప్రభాత సమాచారం తెలుగు దినపత్రిక
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## అదిలాబాద్ దూర విద్య అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్

# సయ్యద్ అబు మజార్ రజాకి సన్మానం

**జైనూర్, జనవరి 17 (ప్రభాత సమాచారం)**

అదిలాబాద్ దూర విద్య అధ్యయన ఉత్తమ కేంద్రం అవార్డు మరియు ఉత్తమ కోఆర్డినేటర్ అవార్డు గ్రహీత సయ్యద్ అబు మజార్ రజా కి శనివారం శాల్వతో సన్మానించి సత్కరించారు. ఇషా తుల్ ఇస్లాం సొసైటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమాతే ఉల్మ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా మెహరాజ్ మాట్లాడుతూ అదిలాబాద్ స్టడీ సెంటర్ ఆర్డినేటర్ శ్రీసయ్యద్ అబు మజార్ రజా పర్యవేక్షణలో చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గత 30 సంవత్సరాల క్రితం గుల్షన్ హైస్కూల్ స్థాపించి ఎంతోమందికి పేద విద్యార్థులు విద్యానందించారన్నారు. ఆయన స్థాపించిన పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులు చదివి ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నారన్నారు అని అన్నారు. మౌలానా అబ్దుల్ కలాం అజాద్ యునివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దూరవిద్య అద్యాయన కేంద్రనికి ఉత్తమ అవార్డు సాధించడం హర్షినియం అన్నారు. సయ్యద్ అబ్బు మజార్ రజా అని అన్నారు. గతంలో కూడా 2004, 2006,2008,2012, కూడా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా సత్కరించిందని గుర్తు చేశారు. యువత ఉన్నత చదువుల్లో రాణించి సమాజ సేవ చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ యు ఇమామ్ మౌలానా షేక్ ఇషాక్ అహ్మద్, జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఇమ్రాన్ ఖానా, షేక్ ముక్తార్, యూసుఫ్ ఖాన్,యూత్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఆరిఫ్, అమీర్, కరీం, జుబేర్, సమీర్, అయ్యూబ్, తదితరులు పాల్గొన్నారు.

